# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 14 : కూకట్‌పల్లి సెక్షన్ పరిధిలో లైన్ల మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ చైతన్య తెలిపారు. నేడు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సంగీత్ నగర్, దయారుగూ డ, శ్రీ సాయి నగర్, సాయిబాబా టెంపుల్, విజ్ఞాన్ పూరీ కాలనీ ప్రాంతాల్లో సరఫరా ఉండదు.

మాదాపూర్ : చందానగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కె.వి .మార్తాండ నగర్ ఫీడర్ పరిధిలోని న్యూ హఫీజ్‌పేట్, మార్తాండ నగర్, హనీఫ్ కాలనీ ప్రాం తాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, 11 కె.వి. ప్రేమ్ నగర్ ఫీడర్ పరిధిలోని న్యూ హఫీజ్‌పేట్, టోటల్ ప్రేమ్‌నగర్ అంతట, ప్రేమ్ నగర్ బీ – బ్లాక్ ప్రాంతాల ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, 11 కె.వి. మార్కెట్ ఫీడర్ పరిధిలోని శిల్పా గార్డెన్, సీఎం తోట, ప్రేమనగర్ బీ – బ్లాక్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 1:30 నుంచి 3:30 గంటల వరకు, 11 కె.వి. ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ ఫీడర్ పరిధిలోని ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ, సవత కో – ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ప్రాంతాల్లోఉదయం 11 : 30 నుంచి 12 గంటల వరకు అంతరాయం కలగనున్నట్లు చందానగర్ ఏఈ దీప్తి తెలిపారు.

దుండిగల్ : 33/11 కేవీ నిజాంపేట్ సబ్ స్టేషన్ లోని మరమ్మతులు, మెయింటెనెన్స్ పనుల కారణంగా పలు ప్రాంతాల్లో శనివారం సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాజు నాయక్ తెలిపారు. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు 11 కేవీ, నిజాంపేట్ ఫీడర్, 11 కేవీ శ్రీనివాస కాలనీఫీడర్, 11 కేవీ జర్నలిస్ట్ కాలనీ ఫీడర్ల పరిధిలోని బాలాజీ వెస్ట్ కౌంటీ, శ్రీనివాస హౌసింగ్ సొసైటీ,బాలాజీ కాలనీ, ఇందిరమ్మ కాలనీ –3, కేటీఆర్ కాలనీ, శ్రీనివాస కాలనీ, బాలాజీ మెడోస్, అఖిల అబౌడే , బండారి లేఔట్ కాలనీలోని రోడ్ నెంబర్ 4 సీ నుండి 9 సీ వరకు, జర్నలిస్ట్ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు తెలిపారు. మధ్యాహ్నం 2 : 30 నుంచి 3 : 00 గంటల వరకు 11 కేవీ రాజధాని ఫీడర్ పరిధిలోని గ్రామపంచాయతీ రోడ్, రెడ్డీస్ ఎవెన్యూ, ఆదిత్య లగూన్, శ్రీ బాలాజీ టవర్స్ ప్రాంతాల్లో సరఫరా ఉండదు.

జగద్గిరిగుట్ట : ఫీడర్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జగద్గిరిగుట్ట ఏఈ రాధాకిషన్‌రెడ్డి తెలిపారు. షిరిడి హిల్స్ ఫీడర్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప, షిరిడి హిల్స్, భూదేవి హిల్స్ , కూనమహాలక్ష్మి నగర్, అంజయ్యనగర్ ప్రాంతాల్లో మధ్యాహ్నం 11:30 నుంచి 1:30 గంటల వరకు విద్యుత్ ఉండదు. అలాగే జగద్గిరిగుట్ట ఫీడర్ పరిధిలోని జగద్గిరి నగర్, బీరప్ప నగర్, అంజయ్య నగర్, మైసమ్మ నగర్, సోమయ్య నగర్ లో మధ్యాహ్నం రెండున్నర నుంచి 3.30 వరకు విద్యుత్ ఉండదు

మియాపూర్ , ఫిబ్రవరి 14 : 11 కె.వి. ఎన్టీఆర్ నగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఎన్టీఆర్ నగర్, కేటీఆర్ నగర్, జయశంకర్ కాలనీ ,పీజేఆర్ నగర్ ప్రాంతాల్లో శనివారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు , 11 కె.వి. పీజేఆర్ నగర్ ఫీడర్ పరిధిలో పీజేఆర్ నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్, కమలమ్మ నగర్, శివాజీ నగర్ ప్రాంతాల్లో శనివారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు భాగ్యనగర్ ఏఈ షాబాజ్‌తెలిపారు. 11 కె.వి. ఫేస్ రెండు, 11 కె.వి. శ్రీనివాసము ,11 కె.వి. పద్మావతి 11 కె.వి. వినాయక ఫీడర్ల పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా ఫేస్ టు, శ్రీనివాసం , జయనగర్ ,పద్మావతి నగర్ , కేపీహెచ్‌బీ మెయిన్ రోడ్డు, వినాయక ,శాత వాహన నగర్ ప్రాంతాల్లో శనివారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు.

# పథకాలు సద్వినియోగం చేసుకోండి



సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేస్తున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



కూకట్‌పల్లిలో సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు



కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 14 : అనారోగ్యంతో వైద్యశాలలో చేరిన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే ఎం. కృష్ణారావు అన్నారు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాలాజీ నగర్ డివిజన్‌కు చెందిన బేబీ షేక్ అనయకు రూ. లక్ష... మూసాపేట డివిజన్ కు చెందిన టి.పుష్పలతకు రూ. లక్ష సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదలను కష్టకాలంలో ఆదుకునేందుకు ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత..

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి14: సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిరుపేదల ప్రాణాలు నిలుస్తున్నాయని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. 130 సుభాష్ నగర్ డివిజన్ సురారం కాలనీకి చెందిన ఎల్.నాగలక్ష్మి, మాస్టర్ ఎండీ ఫజల్ ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవడంతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ను ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సదరు కుటుంబానికి భరోసానిచ్చి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కింద దరఖాస్తు చేయించి రూ.2.50 లక్షల విలువగల ఎల్వోసీ మంజూరు చేయించారు. సంబంధిత చెక్కును శుక్రవారం క్యాంపు కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, కార్పొరేటర్ కె. జగన్ తో కలిసి వారికి అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ .. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయ నిధి ద్వారా చికిత్సకు ఆర్థిక సాయం అందించి ఈ పథకం ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా నిరుపేద ప్రాణాలు నిలబడ్డాయన్నారు. కార్యక్రమంలో 126 డివిజన్ అధ్యక్షుడు రుద్రా అశోక్, వేణు యాదవ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్ట్ గ్యాలరీలో 'నాయక్ సిటీ' ఎగ్జిబిషన్



మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో నాయక్‌సిటీ పేరిట చిత్రకారుడు కె. రాజేష్ నాయక్ ఏర్పాటు చేసిన సోలో ఆర్ట్ ఎగ్జిబిషన్ శుక్రవారం ప్రారంభమైంది. ప్రముఖ ఆర్టిస్ట్ అంజు పొద్దర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రదర్శనలో చిత్రాలను కళాకారులతో కలిసి తిలకించారు. రాజునాయక్ గీసిన 50 ఆర్ట్ వర్క్స్ ఈ నెల 23 వరకు ప్రదర్శనలో ఉంచనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

- కొండాపూర్

# స్పందించి.. మీటర్ కనెక్షన్ తొలగించారు

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్



కనెక్షన్ తొలగిస్తున్న కొంపల్లి మున్సిపాలిటీ విద్యుత్ విభాగం సిబ్బంది

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14: కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉమామహేశ్వర నగర్ కాలనీ ఉన్న ప్రభుత్వ బోరును ఐదేండ్లుగా ఎన్సీఎల్ నార్త్ కాలనీలో ప్రైవేట్ గ్రేటెడ్ కమ్యూనిటీ కనెక్షన్ అక్రమంగా ఇచ్చుకున్నారు. శుక్రవారం నమస్తే తెలంగాణలో 'బోర్ల నీళ్లు వృథా' శీర్షికపై కథనం వచ్చింది. స్పందించిన కొంపల్లి మున్సిపాలిటీ కమిషనర్ కృష్ణారెడ్డి సంబంధిత ఇంజినీరింగ్ అధికారులతో చర్చించారు. వాస్తవంగా అక్రమంగా గ్రేటెడ్ కమ్యూనిటీ వాసులు వాడుకోవడం నిబంధనలకు విరుద్ధమని తేల్చారు. తక్షణమే నీటి సరఫరా మీటర్ కనెక్షన్ తొలగించాలని విద్యుత్తు సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. మున్సిపాలిటీ ఖజానా నుంచి కరెంటు బిల్లులు చెల్లింపులపై నివేదికలు తయారు చేయాలని కిందిస్థాయి అధికారులకు సూచించారు. మున్సిపాలిటీలో ఇలాంటి వాటిని గుర్తించాలని, వృథాగా నిధుల చెల్లింపు పై పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# ఫార్మా కంపెనీల పేరుతో భూములు లాక్కుంటున్న ప్రభుత్వం

మియాపూర్, ఫిబ్రవరి 14: పేదల భూమి సమస్యలను పరిష్కరించేందుకు బదులుగా ఫార్మా , రింగురోడ్ల పేరిట వారి భూములనే ప్రభుత్వం లాక్కుంటుందని ఎంసీపీఐయూ జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్ ఆరోపించారు. ఈ భూములను కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేసేందుకు పేదల కడుపు కొడుతున్నదన్నారు. ఎంసీపీఐయూ నాయకుడు తాండ్ర కుమార్ మూడవ వర్ధంతి కార్యక్రమం మియాపూర్ డివిజన్ పరిధిలో శుక్రవారం జరిగింది. ఎంసీపీఐ యూ నాయకుడు తుడుం అనిల్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సభ, తొలుత మియాపూర్ చౌరస్తాలోని తాండ్ర కుమార్ స్మారక స్థూపానికి నివాళులర్పించారు. నరసింహ నగర్‌లోని ఆయన విగ్రహాన్ని ఓంకార్ ఆవిష్కరించారు. సభలో ఓంకార్ మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన పేదల భూములను ఫణంగా పెడుతున్నారని ఆరోపించారు.తాండ్ర కుమార్ స్ఫూర్తితో పేదల హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని ఓంకార్ పిలుపునిచ్చారు. తాండ్ర కుమార్ పేదల కోసం శ్రమించి బస్తీలను నెలకొల్పారని ,వాటి రక్షణకు పేదలంతా సంఘటితంగా పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంసీపీఐయూ నాయకులు లు మాధగోని రవి, చలపతిరావు ,నరసింహారావు, , ప్రసాద్ , మురారి, సూర్య ప్రకాశ్ ,మనం సుధాకర్ ,మట్టయ్య కుమార స్వామి, సుకన్య తుకారం దశరథ్ పాల్గొన్నారు.

# పుల్వామా అమరవీరులకు నివాళి



జేఎన్టీయూహెచ్ వర్సిటీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అమరవీరులకు నివాళులర్పిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

కేపీహెచ్‌బీ కాలనీ : జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద జేఎన్టీయూహెచ్ జేఏసీ ఆధ్వర్యంలో పుల్వామా అమరవీరులకు నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ...2019 ఫిబ్రవరి 14న జమ్ము కశ్మీర్‌లోని పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిలో 40 మంది జవాన్లు అమరులైనారని గుర్తుచేశారు. దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల త్యాగాలు గొప్పవని కీర్తించారు. కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షుడు ఆదిమల్ల పవన్, సుకుమార్, కె. దీలీప్, నయన్, సైద రాజ్‌పుత్, కార్తిక్ శర్మ, సుభాషిశ్,అభిరామ్, లోకేశ్, సాయి ప్రణవ్, అభిరామ్ రెడ్డి,శరణ్య , నిఖిల్ , వేణుగోపాల్, సుజిత్,యేగేశ్, యశ్వంత్, అరుణ్, సూరజ్ పాల్గొన్నారు.

# విద్యార్థులు పరీక్షలను బాగా రాయాలి

మియాపూర్, ఫిబ్రవరి 14: పరీక్షలు సమీపిస్తున్న సందర్భంగా విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ఆత్మస్థైర్యంతో రాయాలని హైదర్‌నగర్ కార్పొరేటర్ శ్రీనివాసరావు సూచించారు. మంచి ఆహారం తీసుకొని, క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. క్షత్రియ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హైదర్ నగర్ లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు పరీక్ష కిట్లను శుక్రవారం పాఠశాలలో కార్పొరేటర్ అందించారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు చదువులో ఆటపాటల్లో తమ సత్తాను చాటుతున్నరని పూర్వ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని తమ నైపుణ్యాన్ని చాటాలని పిలుపునిచ్చారు. విద్యార్థులకు పరీక్ష కిట్లు అందించిన క్షత్రియ యూత్ ఫెడరేషన్ ప్రతినిధులను కార్పొరేటర్ శ్రీనివాస్ రావు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, క్షత్రియ యూత్ ఫెడరేషన్ ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కోర్టులో న్యాయవాదుల నిరసన



న్యాయమూర్తిపై దాడి నేపథ్యంలో కూకట్‌పల్లి కోర్టులో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 14 : రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయమూర్తిపై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం కూకట్‌పల్లి న్యాయ సముదాయం ఆవరణలో రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయమూర్తిపై జరిగిన దాడిని నిరసిస్తూ న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ..గతంలో ఇలాంటి ఘటనలు జరిగినా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని... భవిష్యత్‌లో పునరావృతం కాకుండా ఉండాలంటే కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి కోర్టు బార్ సోసియేషన్ ప్రధాన కార్యదర్శి తాండ రమేష్ కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు నటరాజు, జాయింట్ సెక్రెటరీ యాదయ్య, కోశాధికారి ఖలీల్ పాషా, మహిళా ప్రతినిధి సదాలక్ష్మి, కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ రెడ్డి, భార్ సోసియేషన్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జాకీర్ హుస్సేన్ అఖిలేశ్, సీనియర్ న్యాయవాది కేసాని సురేష్ బాబు, శేఖర్ బాబు, హర్షవర్ధన్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## బస్తీ దవాఖాన ఆకస్మిక తనిఖీ



రాజీవ్‌గాంధీ నగర్ బస్తీ దవాఖానను శుక్రవారం కార్పొరేటర్ సవ్య బేగం ఆకస్మిక తనిఖీ చేశారు. దవాఖానలో రోగులకు అందుతున్న సేవలు, అందుబాటులో ఉన్న మందులపై ఆరా తీశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు, బస్తీ దవాఖాన ఏర్పాటుతో ఆరోగ్య భద్రత కల్పించిన ఘనత అప్పటి సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.

- అల్లాపూర్

## అర్ధరాత్రి రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

మియాపూర్ : మియాపూర్ విలేజ్ లో రూ.17 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అధికారులతో కలిసి గురువారం అర్ధరాత్రి ఆకస్మికంగా పరిశీలించారు. నిర్మాణ పనుల్లో ఎటువంటి నాణ్యత లోపాలు ఉండవద్దని, సకాలంలో పనులు పూర్తి చేయాలని సూచించారు .కార్యక్రమంలో డీఈ దుర్గాప్రసాద్, ఏఈ సంతోష్, పార్టీ నాయకులులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయదారుడి రిమాండ్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 14 : గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తిని ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ టీం పట్టుకొని కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ అధికారులకు అప్పగించగా నిందితుడిని రిమాండ్‌కు తరలించిన ఘటన శుక్రవారం చోటుచేసుకున్నది. కుత్బుల్లాపూర్ ఎక్సైజ్‌పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజమండ్రికి చెందిన యేండ్లపల్లి సందీప్ బాచుపల్లి లోని డీపీఎస్ స్కూల్ సమీపంలో అద్దెకు ఉంటూ నిర్మాణ రంగంలో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నాడు. అప్పుల పాలు కావడంతో మనోవేదనకు గురై గంజాయికి అలవాటు పడ్డాడు. డబ్బులకు ఆశపడి.. మొదటిసారిగా తన వద్ద ఉన్న 1.1 కేజీల గంజాయిని విక్రయిస్తుండగా...ఎక్సైజ్ స్టేట్ ఆఫ్ స్పోర్ట్స్ టీం నకు పట్టుబడ్డాడు. తన వద్ద లభించిన గంజాయి, ద్విచక్ర వాహనం, సెల్ ఫోన్ సీజ్‌చేసి రిమాండ్ తరలించారు.

# సేవాలాల్ జయంతి ఉత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ



కేపీహెచ్‌బీ కాలనీ : జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో సంత్ శ్రీ సేవాలాల్ జయంతి సందర్భంగా నిర్వహించే హర్ ఏక్ ఘర్ భోగ్ కార్యక్రమ గోడ పత్రికను వర్సిటీ ప్రొ. రూప్ సింగ్ , విద్యార్థి సంఘం నాయకులతో ఆవిష్కరించారు. బంజారాల ఆరాధ్య దైవమైన సేవలాల్ జయంతిని అంగరక వైభవంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో బంజారా విద్యార్థి సంఘం నాయకులు లకావత్ భాను ప్రకాశ్ నాయక్, ఆకాశ్ నాయక్, వినోద్ ,రాహుల్, శశి కుమార్ ,సురేష్ ,తిరుపతి, జగన్, రాకేశ్ ,జీవన్, సైదా, గోపి, ఉదయ్ ,కార్తీక్ పాల్గొన్నారు.

## బీ ఫార్మసీ పరీక్ష ఫీజు స్వీకరణ గడువు పొడిగింపు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీలోని బీఫార్మసీ పరీక్ష ఫీజు స్వీకరణ గడువును పొడిగించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీ ఫార్మసీ (పీసీఐ) 3, 5, 7 సెమిస్టర్ల మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్లాగ్ పరీక్ష ఫీజును ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 20వ తేదీ వరకు సంబంధిత కళాశాలలో చెల్లించవచ్చని చెప్పారు.

## వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. అడ్వాన్స్‌డ్ పీజీ డిప్లమా ఇన్ హెల్త్ కేర్ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

## పీహెచ్‌డీ కోర్స్ వర్క్ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పీహెచ్‌డీ కోర్స్ వర్క్ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. 2022–23, 2023–24 బ్యాచ్ లకు చెందిన బ్యాక్లాగ్ అభ్యర్థులు తమ పరీక్ష ఫీజును వచ్చే నెల 12వ తేదీ లోగా సంబంధిత డీన్ కార్యాలయంలో చెల్లించాలని సూచించారు. ఈ పరీక్షలను మార్చి, ఏప్రిల్ నెలల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

# వసంతనగర్ కాలనీలో అక్రమ నిర్మాణాలు సీజ్

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 14 : మూసాపేట సర్కిల్ కే పీ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని వసంత నగర్ కాలనీ, భగత్ సింగ్ నగర్ కాలనీలలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ నిర్మాణాలను జిహెచ్‌ఎంసి అధికారులు సీజ్‌చేశారు. వసంత నగర్ కాలనీలోని ప్లాట్ నంబర్ 213/ఏ, 520, 710, భగత్ సింగ్ నగర్ కాలనీ ఫేస్ –2 లోని 1019 ఫ్లాట్‌లలో నిర్మించిన భవనాలను సీజ్ చేశారు. గతంలో ఈ భవనాలను సీజ్ చేసినప్పటికీ ఏదేచ్ఛగా నిర్మాణ పనులు చేపట్టడంతో తాజాగా మరోసారి భవనాలను సీజ్ చేస్తూ హెచ్చరికలు చేశారు. నిబంధనలను అతిక్రమించి చేపట్టిన నిర్మాణాలపై కఠిన చర్యలు ఉంటాయని టౌన్ ప్లానింగ్ ఏసీపీ మెహర హెచ్చరించారు




# వైద్యశిబిరాల నిర్వహణ అభినందనీయం



దుండిగల్, ఫిబ్రవరి 14: పేద మహిళలకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని దుండిగల్ మున్సిపాలిటీ, 27వ వార్డు మాజీ కౌన్సిలర్ (బీఆర్‌ఎస్) శంకర్ నాయక్ అన్నారు. గ్రాన్యూల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఏఐజీ హాస్పిటల్స్ సంయుక్తంగా శుక్రవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని, తండా–2లో మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ ఉచిత శిబిరాన్ని నిర్వహించింది. కార్యక్రమానికి శంకర్ నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.

# స్కూటీలో తరలిస్తున్న గంజాయి స్వాధీనం

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 14 : స్కూటీలో గంజాయి తరలిస్తున్న ఓ వ్యక్తితో పాటు ఇద్దరు కస్టమర్లను అదుపులోకి తీసుకున్న ఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. ఖాజాగూడలో శుక్రవారం రాయదుర్గం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్నారు. కాగా స్కూటీపై అనుమానాస్పదంగా వెళ్తున్న రాజేంద్రనగర్ చెందిన గణేష్‌సింగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. వాహనాన్ని తనిఖీ చేయగా 500 గ్రాముల డ్రైగంజాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆ సమయంలో అక్కడే ఉన్న కస్టమర్స్ వి. మహేశ్, డి.రవికుమార్ లను సైతం అదుపులోకి తీసుకున్నారు. గంజాయి ఎక్కడి నుంచి కొనుగోలు చేశారు, ఎవరెవరికి విక్రయిస్తారని కోణంలో నిందితుడిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు. మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పార్కు సుందరీకరణ

మియాపూర్ : సౌకర్యవంతమైన వాకింగ్ ట్రాక్ , పచ్చదనం, ఆటపరికరాలు, ఆహ్లాద పరిచేలా పటేల్ కుంట పార్క్ సుందరీకరిస్తున్నట్లు వివేకానంద నగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి తెలిపారు. పటేల్ కుంట పార్కులో అభివృద్ధి పనులను, వెంకటేశ్వర నగర్‌లో జరుగుతున్న యూజీడీ పనులను అధికారులతో కలిసి కార్పొరేటర్ శుక్రవారం పరిశీలించారు. పార్కులో క్యాంటీన్ సెప్టిక్ ట్యాంక్ వాకింగ్ ట్రాక్ పనుల ను వేగవంతంగా నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అధికారులు రామారావు ,చైతన్య ,ప్రియాంక ,కాలనీవాసులు పాల్గొన్నారు.

## వృద్ధురాలు మృతి

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 14: రోడ్డు దాటుతుండగా కారు ఢీకొట్టడంతో ఓ వృద్ధురాలు మృతి చెందిన ఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. గోపన్పల్లి తండాలో నివాసం ఉండే ఎం. శంకర్ లక్ష్మి (67) శుక్రవారం తాండా ఫ్లై ఓవర్ జంక్షన్లో నడుచుకుంటూ వెళ్తుండగా నల్లగండ్ల వైపు నుంచి వచ్చిన కారు ఢీకొట్టింది. తీవ్ర గాయాలు కావడంతో గచ్చిబౌలిలోని హిమగిరి హాస్పిటల్ లో చేర్పించారు. చికిత్స పొందుతూ శంకర్ లక్ష్మి మృతి చెందింది. ఈ మేరకు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బస్తీ దవాఖానల్లో డీఎంహెచ్‌వో తనిఖీ

మేడ్చల్ కలెక్టరేట్ : కీసర, దమ్మాయిగూడ పరిధిలోని బస్తీ దవాఖాన, ఆరోగ్య కేంద్రాలను శుక్రవారం డీఎంహెచ్‌వో డాక్టర్ ఉమాగౌరి తనిఖీ చేశారు. దమ్మాయిగూడ పాత గ్రామం, రాజీవ్ గృహకల్పలో ఉన్న బస్తీ దవాఖానాలు, కీసరలోని సబ్‌సెంటర్, వెల్‌నెస్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రాల్లోని అవుట్‌పేషెంట్ (ఓపీ) , ఫార్మసీ రిజిస్టర్లను తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి అందిస్తున్న సేవల గురించి, మందుల లభ్యత గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. కీసర నిర్మాణంలో ఉన్న ఆరోగ్య , వెల్నెస్ సెంటర్లను సందర్శించారు. ఈ కాంట్రాక్టర్, ఆర్ అండ్ బీ సిబ్బందితో చర్చించారు. పెండింగ్ ఎలక్ట్రికల్ పనులు, బోరుబావి తవ్వకాన్ని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. పరిశీలన సందర్భంగా పల్లె దవాఖానా కోసం కేటాయించిన భూభాగంలో ఆక్రమణ జరిగినట్లు గుర్తించామని డీఎంహెచ్‌వో తెలిపారు. ఈ విషయమై డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, పీహెచ్‌సీ అధికారి నివేదిక ఇవ్వాలని కోరారు.